“ఎవరైతే అల్లాహ్ నందు విశ్వాసముతో మరియు కేవలం అల్లాహ్ నుండి మాత్రమే ప్రతిఫలాన్ని ఆశిస్తూ ‘లైలతుల్ ఖద్ర్’ లో (రమజాన్ నెలలోని ఘనమైన రాత్రి) నమాజు ఆచరిస్తూ (అల్లాహ్ ఆరాధనలలో) గడుపుతారో అతడి పూర్వపు పాపాలన్నీ క్షమించి వేయబడతాయి”

అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: “ఎవరైతే అల్లాహ్ నందు విశ్వాసముతో మరియు కేవలం అల్లాహ్ నుండి మాత్రమే ప్రతిఫలాన్ని ఆశిస్తూ ‘లైలతుల్ ఖద్ర్’ లో (రమజాన్ నెలలోని ఘనమైన రాత్రి) నమాజు ఆచరిస్తూ (అల్లాహ్ ఆరాధనలలో) గడుపుతారో అతడి పూర్వపు పాపాలన్నీ క్షమించి
వేయబడతాయి”.
[దృఢమైనది] [ముత్తఫిఖ్ అలైహి]

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ‘లైలతుల్ ఖద్ర్’ లో అల్లాహ్ యొక్క ఆరాధనలలో గడపడం యొక్క ఘనతను తెలియ జేస్తున్నారు. అది రమజాన్ నెల ఆఖరి పది రాత్రులలో వస్తుంది. ఎవరైతే ఆ రాత్రి యందు ప్రదర్శనా బుద్ధి లేకుండా, పేరుప్రఖ్యాతుల కొరకు కాకుండా, శ్రధ్ధగా నమాజులలో, ఖుర్’ఆన్ పారాయణంలో, అల్లాహ్ ధ్యానములో మరియు ఆయనను వేడుకొనుటలో; ఆ రాత్రి యొక్క ఘనతను విశ్వసిస్తూ మరియు ఆ రాత్రి గురించి ఏమి అవతరించబడినదో దానిలో పూర్తి విశ్వాసముతోను; మరియు అందుకు గానూ అల్లాహ్ ప్రసాదించే పుణ్యఫలంపై ఆశతోనూ గడుపుతాడో, అటువంటి వాని పూర్వపు పాపాలు క్షమించి వేయబడతాయి.

https://sunnah.global/hadeeth/te/show/4202